**ప్రజల మాట ప్రగతి బాట**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం**



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న టీడీపీ నాయకులు

# ప్రచారంలో గులాబీ హవా

**హోరెత్తుతున్న బీఆర్‌ఎస్ ప్రచారం**

**అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన**

**గులాబీపార్టీకి నీరాజనం పలుకుతున్న ప్రజలు**

**మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ.. మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్ణాలు**



హమిదుల్లానగర్ గ్రామంలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ప్రజలు

శంషాబాద్ రూరల్, నవంబర్ 18: ఎన్నికలు సమిపిస్తుండటంతో బీఆర్‌ఎస్‌లోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శనివారం శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మహేశ్, ప్రభాస్, శ్రీను, విష్ణు, బన్నీ ఆదర్శ్, సంతు, శ్రీశైలం, ప్రవీణ్, సిద్ధు, నవీన్, వంశీ, ప్రసాద్, హరి, ఉదయ్‌తో పాటు 50 మంది కవ్వగూడ గ్రామ సర్పంచ్ రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌తోనే ప్రజలందరికి న్యాయం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి పంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడంలేదని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గణేశ్ గుప్తా, నీరటి రాజు ముదిరాజ్, సురేశ్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మురళి, చందు, నరేశ్, రమేశ్ గౌడ్, యాదయ్య, సాయి, సందీప్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

***శంషాబాద్ మున్సిపల్‌లో జోరుగా ప్రచారం...***

శంషాబాద్ రూరల్, నవంబర్ 18: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ సుష్మారెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా హోటల్‌లో బజ్జీలు వేసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ఓటు వేయాలని కోరారు.

***ప్రజల సంక్షేమానికి పెద్ద పీట***

మణికొండ, నవంబర్ 18: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఇంటింటి ప్రచారాన్ని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ఇంటింటా తిరుగుతూ గులాబీ పార్టీ స్టిక్కర్లు ఇంటికి అతికిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజల మద్దతును కోరుతూ వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ మణికొండ మున్సిపాలిటీ సమన్వాయ కర్త తలారి మల్లేశ్ ముదిరాజ్, ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, పార్టీ సీనియర్ నాయకులు ఈదులకంటి మహేశ్, డి.రవీందర్, లక్ష్మయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ నేతృత్వంలో వివిధ కాలనీల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మల్లేశ్ మాట్లాడుతూ.. మూడు పర్యాయాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ప్రకాశ్‌గౌడ్‌కే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీకే మద్దతు పలుకుతున్నారని వచ్చే ఎన్నికల్లో మూడోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి దేశ చరిత్రలో మైలు రాయిగా నిలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు కుంభగళ్ల ధనరాజ్, నీలేశ్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***అత్తాపూర్ డివిజన్ పరిధిలో..***

అత్తాపూర్, నవంబర్ 18: అత్తాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారాన్ని శనివారం బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. రాంబాగ్, వీకర్‌సెక్షన్ కాలనీ, మల్లయ్య టవర్స్, తేజస్వీనగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కలిసి విన్నవించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహిస్తూ రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తోలికంటి సంతోష్‌గౌడ్, నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, అమరేందర్, సురేశ్‌రెడ్డి, మిద్దెల రాజురెడ్డి, సోను అగర్వాల్, సత్తిరెడ్డి, కామసాని మహేందర్‌రెడ్డి, కావలి శేఖర్, సేగురి అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***ఇంటింటికి బీఆర్‌ఎస్ ప్రచారం***

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 18: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. మైలాదేవ్‌పల్లి, బాబుల్‌రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ మరోసారి కారు గుర్తుకు ఓటేసి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు.



పెద్దగోల్కొండ గ్రామంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు




ఎన్నికల ప్రచారంలో శంషాబాద్ పట్టణంలోని హోటల్‌లో బజ్జీలు వేస్తున్న చైర్మన్ సుష్మారెడ్డి



మణికొండ మున్సిపాలిటీ 10వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, మహిళా సంఘాల నాయకులు



నెక్నాంపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు కుంభగల ధనరాజ్ తదితరులు




హ్యాపీహోమ్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు



మైలార్‌దేవ్‌పల్లిలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న బీఆర్‌ఎస్ మహిళా నాయకులు